ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 06.01.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ తీసుకువచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

2. భవిష్యత్ తరాల కోసమే హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శాసన సభలో తెలియజేశారు.

3. భూములకు సంబంధించిన పలు విభాగాలను భూభారతి పోర్టల్‌లో ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

4. తెలంగాణ వస్తు సేవల పన్ను సవరణ బిల్లుతో సహ నాలుగు బిల్లులను శాసనమండలి ఈరోజు ఆమోదించింది. అనంతరం నిరవధికంగా వాయిదా పడింది.

------------------------

**భట్టి**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ తీసుకువచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదగడమే లక్ష్యమని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 ఆశయాలు, లక్ష్యాలు అంశంపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇది కేవలం ప్రభుత్వ నివేదిక కాదని, మన పిల్లల భవిష్యత్తుకు ఒక దిశా నిర్దేశం అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని అభివృద్ధి బాట పట్టించడమే ధ్యేయమన్నారు. మహిళా సంఘాలను కార్పోరేట్ సంస్థలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.

**బైట్ భట్టి విక్రమార్క**

**జీఎస్**

--------------------------------

**మంత్రి శ్రీధర్ బాబు**

భవిష్యత్ తరాల కోసం హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నామని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్ పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.... దీనిని సాదాసీదా భూమార్పిడిగా చూడవద్దని, సలహాలు స్వీకరిస్తామని అన్నారు. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతంలో కాలుష్యం లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

**బైట్ శ్రీధర్ బాబు**

**జీఎస్**

-----------------------------

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్, సర్వే- ల్యాండ్ రికార్డ్స్ విభాగాలను భూభారతి పోర్టల్‌లో ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని మార్చి నాటికి ఇది ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు, పారదర్శకంగా ఉండేలా ఈ పోర్టల్‌ను రూపొందించామని వెల్లడించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, దేవాదాయ, అటవీ, వక్ఫ్ భూములు తదితర అన్ని వివరాలు కనిపించేలా పోర్టల్‌లో పొందుపరిచామని తెలిపారు. ఈరోజు నాంపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతుల భూములకు సంబంధించి గుండెకాయలాంటి సర్వే విభాగాన్ని పటిష్టపరుస్తున్నామని అన్నారు.

**జీఎస్**

------------------------

**బిల్లు**

తెలంగాణ వస్తు సేవల పన్ను సవరణ బిల్లుతో సహా నాలుగు బిల్లులను  శాసనమండలి ఈరోజు ఆమోదించింది. వీటిలో తెలంగాణ విశ్వ విద్యాలయాల చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ సవరణ బిల్లులను కూడా శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ రోజు ఈ బిల్లులతో సహా పలు అంశాలపై చర్చ జరిగిన అనంతరం మండలి నిరవధికంగా వాయిదా పడింది

**జీఎస్**

-------------------------------

**ఏఐ**

కృత్రిమ మేధస్సు మానవ జీవితంలో పెను మార్పు తీసుకువస్తోందని ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద అన్నారు. ఈరోజు జైపూర్‌లోని JECCలో జరిగిన ప్రాంతీయ AI ఇంపాక్ట్ కాన్ఫరెన్స్ లో ప్రసాద ప్రసంగిస్తూ.. భారత AI మిషన్ కోసం కేంద్రప్రభుత్వం 10 వేల కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను కేటాయించిందని అన్నారు.

**ఎస్ఎస్డీ**

---------------------------

**శ్రీధర్ బాబు**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని శాసనమండలిలో తెలిపారు.

**డెస్క్**

----------------------------

**పొంగులేటి**

తెలంగాణలో గత ప్రభుత్వం మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ.. బీఆర్ఎస్ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణను సరిచేస్తామని అన్నారు.

**జీఎస్**

----------------------------

**ఈసీఐ**

భారత ఎన్నికల కమిషన్ 2025 సంవత్సరానికి గానూ ఉత్తమ ప్రచారానికి మీడియా అవార్డు కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. ఓటర్లకు అవగాహన కల్పించి, ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంచడంలో, ప్రోత్సహించడంలో మీడియా సంస్థలు చేసిన అత్యుత్తమ సహకారాన్ని గుర్తించడం ఈ అవార్డుల లక్ష్యంగా ఉంది. ప్రింట్, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్ మీడియాతో సహా నాలుగు విభాగాలలో ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. అన్ని నామినేషన్లను ఈసీఐ స్థాయిలో జ్యూరీ పరిశీలిస్తుంది. ఈ అవార్డులను ఈ సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25వ తేదీన ప్రదానం చేస్తారు. దరఖాస్తులను ఈ నెల 7వ తేదీలోగా సమర్పించాలని ఎన్నికల సంఘం తెలిపింది. దరఖాస్తులను నిర్వచన్ సదన్, అశోకారోడ్, ఢిల్లీ చిరునామాకు పంపించాలని కోరింది. ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించింది.

**జీఎస్**

---------------------------

**రాంచందర్ రావు**

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అధ్యక్షతన ఈరోజు జీహెచ్ఎంసీ పరిధిలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ వార్డుల విస్తరణ అంశం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, అభ్యంతరాలపై.. అలాగే రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేశారు.

**డెస్క్**

--------------------------

**హరీష్ రావు**

కాంగ్రెస్ ప్రభుత్వం రెండేండ్లుగా గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ శాసన సభ్యులు హరీష్ రావు విమర్శించారు. ఈ రోజు సిద్దిపేటలో కొత్తగా ఎన్నికైన నియోజకవర్గం పరిధిలోని సర్పంచులకు, ఉప సర్పంచులకు జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలకు అవసరమైన నిధులు ఇచ్చామని అన్నారు.

**పీటీసీ - సిద్దిపేట**

------------------------

**వీబీ జీ రామ్ జీ పథకం**

కేద్ర ప్రభుత్వం విబీ జీ రామ్ జీ పథకం తీసుకురావడం సంతోషకరమని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఆశిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సేదూరి మధు చెప్పారు. ఆకాశవాణి తో మాట్లాడుతూ.....

**బైట్ సేదూరి మధు**

పీటీసీ – రాజన్న సిరిసిల్ల

----------------------------

**కొత్తకొండ జాతర**

రెండు రోజుల్లో కొత్తకొండ జాతర పనులను పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సునీతతో పాటు వివిధ శాఖల అధికారులతో జాతరపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... భక్తులకు అసౌకర్యాలు కలగకుండా మౌలిక వసతులను కల్పించాలన్నారు.

**పీటీసీ - వరంగల్**

------------------------

**వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని బద్ది పోచమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులు ముందుగా వేములవాడకు వచ్చి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

---------------------------

**గంగాపూర్ దేవాలయం**

ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెల చివర వారంలో నిర్వహించనున్న గంగాపూర్ జాతర ఏర్పాట్లను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నితికా పంత్ పరిశీలించారు. దేవాలయ ప్రాంగణాన్ని పరిసర ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

----------------------------